

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

దసరా శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 100 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru




BLUE HORIZON
విజయదశమి శుభాకాంక్షలతో
18 నే విడుదల
A PRAVEEN JETTI Film
కల్లు కాంపౌండ్
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
PRODUCERS
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU) , Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


KROSSWIRE KREATIONS
A FILM BY
KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS
OCTOBER
18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా
శుభాకాంక్షలు
వీక్షణం
THE OBSERVER IS OBSERVED
WRITTEN & DIRECTED BY MANOJ PALLETI
PRODUCED BY P. PADMANABHA REDDY
ADITYA MUSIC


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH ENTERTAINMENT LLP
దసరా
శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY
RAMESH CHEPPALA
PRODUCED BY
VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE
OCTOBER
25
IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT. CHINTA VARALAXMI PRESENTS
SRICHAKRAAS ENTERTAINMENTS
K.A. PRODUCTIONS
దసరా
శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAAM
క


SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA
MURALI KRISHNA CHINTALAPATI
PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ
రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH PRODUCED BY CHINTHAPALLI RAMARAO (BE)


దసరా
శుభాకాంక్షలు
హంతుడు
THE DESTROYER
STORY - SCREENPLAY - DIALOGUES - DIRECTION
RAJ THALLURI
PRODUCERS
DR. LAKSHMANA RAO DIKKALA , DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా
శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

14న సీనియర్ పురుషుల హాకీ ఎంపికలు

సుభాష్‌నగర్, అక్టోబరు 11: సీనియర్ పురుషుల హాకీ ఎంపికలు అక్టోబరు 14న తేదీన నిర్వహిస్తున్నట్లు హాకీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విశాఖ గంగారెడ్డి, సదమస్తుల రమణ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని మినీస్టేడియంలో ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపి కలకు వచ్చే క్రీడాకారులు హాకీ ఇండియా ఐడి నెంబర్ తప్పక కలిగి ఉండాలన్నారు. ఇందులో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు అసోసియేషన్ ట్రెజరర్ పింజ సురేందర్, జాయింట్ సెక్రెటరీ మహ్మద్ ఆరిఫ్, ఈసీ మెంబర్ నగేష్‌లకు రిపోర్ట్ చేయాలని కోరారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

దసరా శుభాకాంక్షలు

శనివారం | 12-10-2024 | పేజీలు: 8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 21 సంచిక (Issue) : 100 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం; తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00, రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda and Bengaluru

జిల్లా ప్రజలకు ప్రముఖుల విజయదశమి శుభాకాంక్షలు


నిజామాబాద్‌అర్బన్, అక్టోబరు11: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాకుచెందిన ప్రముఖులు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, రాష్ట్రవ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు కేఆర్ సురేష్‌రెడ్డి, ధర్మపురి అర్వింద్, సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, కార్పొరేషన్ చైర్మన్లు తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, అన్వేష్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ కల్మేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.





పండుగ పూట ధరల మంట!

- భారీగా పెరిగిన నిత్యావసర సరుకులధరలు
- కూరగాయల ధరలదీ అదేబాట
- ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ కొనలేని పరిస్థితి
- పండగవేళ జిల్లా వాసుల కష్టాలు



నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 11: బతుకమ్మ, దసరా పండుగల వేళ వంటింట్లో ధరల మంటలు జిల్లా ప్రజలకు భారంగా మారాయి. ప్రజలంతా సంతోషంగా జరుపుకునే బతుకమ్మ, దసరా పండుగల సమయంలో కొత్త బట్టలు కొనుక్కోవడం ఆనవాయితీగా వస్తోంది. అసలే పండగ ఖర్చులు ఉండగా మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు అల్లం, ఎల్లిగడ్డలతో పాటు నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పండుగ పూట సంతోషం నీరుగారుతోంది. పండగ సందర్భంగా ఎక్కడెక్కడో ఉన్న వారంతా సొంత ఇళ్లకు చేరుకుంటుండగా ధరల ప్రభావం ప్రతీ ఒక్కరి మొఖాలలో స్పష్టంగా కనబడుతోంది. పండుగల ఉత్సాహం పక్కనపెడితే ధరల పెరుగుదల సామాన్యుడికి భారంగా మారుతోంది. ఒకవైపు ఇంటిల్లిపాదికి కొత్త బట్టల కోసం ఖర్చు ఉండగా మరోవైపు ఈ ధరల ప్రభావం ఇబ్బందులకు గురి చేస్తోంది. జిల్లాలో పప్పులు, నూనెలతో పాటు బియ్యం, కూరగాయలు, అల్లం వెల్లుల్లి ధరలు కూడా పెరగడంతో సామాన్యుడు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. కూరగాయల ధరలతో పాటు పప్పుల ధరలు కూడా పెరగడంతో ఇండ్లల్లో పప్పుచారు కూడా తినలేని పరిస్థితి నెలకొంది. వంట నూనెల రేట్లు సైతం పెరిగాయి. లీటరుకు రూ.25 నుంచి 30 వరకు పెరగడంతో వంట నూనె వాడాలంటేనే భయమేస్తోంది. ఒక్కో కుటుంబం నెలకు నాలుగైదు లీటర్ల వంట నూనె సరాసరి వాడుతుంటే నూనె మీదనే నెలకు ఒక్క కుటుంబానికి రూ.150 నుంచి 200 వరకు అదనపు భారం పడుతుంది. ధరల నియంత్రణ లేకపోవడంతో మార్కెట్‌లో అన్ని రకాల వస్తువుల ధరలు అడ్డగోలుగా పెరిగాయి. సన్నరకం బియ్యం క్వింటాలుకు రూ.6600 వరకు ఉండగా పాతరకం ధర ఇంకా ఎక్కువగానే ఉంది. శనగపప్పు ధర గతంలో కిలోకు రూ.70 వరకు ఉండగా ప్రస్తుతం రూ.110కి చేరింది. కందిపప్పు ధర కూడా కిలో రూ.180 వరకు ఉంది. పెసరపప్పు కిలో రూ.125 నుంచి 130 వరకు అమ్ముతున్నారు.

ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు

మార్కెట్‌లో కూరగాయల రేట్లు అమాంతం పెరిగిపోయాయి. పండుగ పూట కూరగాయల రేట్లకు మరింత రెక్కలు వచ్చాయి. గతంలో టమాట కిలో రూ.30 నుంచి 40 వరకు ఉండగా ప్రస్తుతం రూ.60 నుంచి 70 అమ్ముతున్నారు. చిక్కుడుకాయ, బీరకాయ, బెండకాయ కిలోకు రూ.60 నుంచి 80లకు విక్రయిస్తున్నారు. పచ్చిమిర్చి కిలో రూ.100 వరకు అమ్ముతుండగా కొత్తిమీర, కరివేపాకు రేట్లు కూడా అమాంతం పెరిగిపోయాయి. ఇదివరకు రూ.200ల వరకు కూరగాయలు కొంటే కొత్తిమీర, కరివేపాకు ఉచితంగా ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం వాటికి కూడా డబ్బులు అడుగుతున్నారు. కూరగాయలతో పాటు మాంసం రేట్లు కూడా అమాంతం పెరిగిపోయాయి. పండగ పూట మటన్ కిలో రూ.750 నుంచి 800 వరకు అమ్ముతున్నారు. చికెన్ ధర కిలో రూ.250 నుంచి 300 వరకు అమ్ముతున్నారు. కోడిగుడ్ల రేట్లు సైతం పెరిగిపోయాయి. ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డల రేట్లు కూడా గతంలో ఎన్నడులేని విధంగా పెరిగిపోయాయి. పది కిలోల ఉల్లిగడ్డలు రూ.500ల వరకు అమ్ముతున్నారు. అంటే ఉల్లిగడ్డ కిలో రూ.50 నుంచి 60ల వరకు రిటైల్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఎల్లిగడ్డ కిలో రూ.800ల వరకు అమ్ముతున్నారు. పావుకిలో ఎల్లిగడ్డ రూ.200ల వరకు విక్రయిస్తున్నారు. ప్రతీ వంటకాల్లో ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ తప్పనిసరి ఉండటంతో ఎంత రేటు పెరిగిన వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఉల్లిగడ్డ రేట్లలో ఎచ్చుతగ్గులు ఉంటున్నప్పటికీ ఎల్లిగడ్డ రేట్లు మాత్రం విపరీతంగా పెరిగాయి.

సామాన్యుడు విలవిల

నిత్యవసర సరుకుల ధరలతో పాటు కూరగాయల ధరలు పండగ పూట పెరగడంతో సామాన్యుడు విలవిలలాడుతున్నాడు. పండగను కూడా సంతోషంగా జరుపుకోలేని పరిస్థితుల్లో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్య కూలీలు, పేదవారు ఇబ్బందులు పడుతున్నారు. పండుగ పూట కొత్త బట్టల కొనుగోలుకే కష్టసాధ్యమైన స్థితిలో సరిగ్గా వంట చేసుకొని తినలేని పరిస్థితుల్లో పేదవారు జీవిస్తున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎడాపెడా రేట్లు పెంచి సామాన్యులకు ఇబ్బందులు కలిగించే కొన్ని వస్తువులపై జిల్లా అధికారులు నియంత్రణ పెట్టాలని సామాన్యులు కోరుతున్నారు.

నుడా చైర్మన్‌గా కేశవేణు నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ



సుదర్శన్‌రెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న కేశవేణు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 11: నిజామాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా) చైర్మన్‌గా కేశవేణు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నియామకపత్రాన్ని అందుకున్నారు. మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్‌శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఉత్త ర్వులు జారీచేశారు. జిల్లాకు చెందిన మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్ర భుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్, ముఖ్యమంత్రి సలహాదారులు వేంనరేందర్‌రెడ్డిలను ఆయన హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తనను నుడాచైర్మన్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ నగరంలో కౌన్సిలర్‌గా, జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి అధ్యక్షుడిగా, గత 14ఏళ్లుగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. నగరంలో సీనియర్ నాయకుడిగా ఉన్న కేశవేణు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఆశించినాసమీకరణాల కారణంగా నుడాచైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. తన నియామకానికి కృషిచేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

మహిశాసుర మర్దినిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

- నీరాజనాలు పలికిన భక్తులు
- హోమాలు, అన్నప్రసాదాలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 11: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాదేవి శుక్రవారం మహిశాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. చెడును తొలగించి మంచిని అందించే మాతగా అమ్మను పూజించారు. రెండు చేతులతో త్రిశూలాన్ని చేతపట్టుకొని దుష్ట శిక్షణ శిష్టరక్షణ అందిస్తున్నట్లుగా అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి వేదమంత్రాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయాల్లో, మంటపాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఓడిబియ్యం సమర్పించుకున్నారు. పలుచోట్ల దుర్గా హోమాలు, మహా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఏడుపాయల దుర్గమ్మ, తుల్జాభవాని, న్యాల్‌కల్‌రోడ్‌లోని లలితాదేవి ఆలయం, నీలకంఠేశ్వర ఆలయంలోని పార్వ తీ దేవాలయం, దేవిరోడ్‌లోని దేవిమాత ఆలయం, పోచమ్మగల్లిలోని పోచమ్మ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం, గాండ్ల యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన అమ్మవారు, చంద్రనగర్‌లోని నాగదేవత ఆలయంలో నెలకొల్పిన దేవి మాత మంటపం, గుజరాతీ భవన్‌లోని దేమి మాత, వ్యాస్‌భవన్‌లోని దేవిమాత, గాజుల్‌పేట్‌లోని దేవిమంటపాల్లో ప్రత్యేక పూజలు, మహా అన్నప్రసాదాలను నిర్వహించారు.

దేవిమాతను దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో వివిధ మంటపాల్లో కొలువుదీరిన దుర్గామాతలను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శుక్రవారం దర్శించుకున్నారు. మంటపాల్లోని దేవిమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవాని మాల ధరించే భక్తులు యేటికి యేడు పెరుగుతూ అమ్మవారి సేవలో తరించడం అభినందనీయమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొమ్మిదిరోజులపాటు నవరాత్రి పూజలో ఉపవాస దీక్షను పాటిస్తూ దేశప్రజలను సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండే విధంగా అమ్మవారిని పూజిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

టాస్క్‌ఫోర్స్ ఏసీపీపై బదిలీ వేటు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు11: నిజామాబాద్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న ఏసీపీపై బదిలీ వేటు పడింది. టాస్క్‌ఫోర్స్ విభాగం ఏసీపీ విష్ణుమూర్తిని డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా.. ఈయనపై పలు సివిల్ పంచాయతీల్లో తలదూర్చిన, అక్రమ దందాలు నిర్వహించే వారి నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేసి నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు విచారణ జరిపి నివేదికను డీజీపీకి అందజేశారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ బాధ్యతల నుంచి తప్పించారు. కాగా.. సీసీఎస్ ఏసీపీ నాగేంద్ర చారికి టాస్క్ ఫోర్స్ విభాగం అదనపు బాధ్యతలు అప్పగించారు. సత్వరమే బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ మెమో జారీ చేశారు.





• కొనుగోలు దారులతో బిజీగా ఉన్న వ్యాపారులు





పూజా సామగ్రిని కొనుగోలు చేస్తున్న దృశ్యం

మార్కెట్‌కు దసరా శోభ

- జోరుగా కొత్త వస్తువుల అమ్మకాలు
- చెడుపై మంచి విజయానికి ప్రతీక దసరా
- నేడు విజయదశమి పర్వదినం

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 11: త్రేతాయుగంలో రాముడు రావణాసురిడిపై విజయం, ద్వాపర యుగంలో కౌరవులపై పాండవుల విజయం, మహిశాసురిడిని సంహరించిన దుర్గాదేవి చెడుపై మంచి విజయానికి సూచికగా విజయదశమి పర్వదినాన్ని జరుపుకుంటారు. విజయదశమి పర్వదినం నాటి త్రేతాయుగం మొదలుకొని కలియుగం వరకు ఇతిహాస గ్రంథాల్లో దుష్టులను శిక్షించడం మంచికి విజయం చేకూరుతుందని తెలియజేసే పండుగగా భావిస్తారు. ప్రతీయేటా ఆశ్వీజ మాస దశమి రోజున ఈ పర్వదినాన్ని నిర్వహిస్తారు. ఈరోజున చేపట్టే ప్రతీపనిలో విజయం లభిస్తుందని శాస్త్రం చెబుతోంది. సంవత్సరం పొడవున శుభముహూర్తాల్లో విజయదశమి పర్వదినం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తారు. దసరా పర్వదినం రోజున శమీ వృక్షాన్ని పూజించడం వల్ల ఆరోగ్యంతో పాటు లక్ష్మి తమ ఇంట స్థిర నివాసంగా ఉంటుందని విశ్వసిస్తారు. తెలంగాణ ప్రాంతంలో విజయదశమి రోజున పాలపిట్టను దర్శించుకోవడం వల్ల దసరా పర్వదినం ముగుస్తుందని భావిస్తారు. దసరా రోజున లక్ష్మినారాయణుడిని పూజించడం, దేవాలయానికి వెళ్లి శమీ ఆకులను సమర్పించి దైవానుగ్రహాన్ని పొందడం ప్రత్యేకం. శమీ ఆకులను పెద్దలకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు అందించి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ రోజు శమీ వృక్షానికి పూజించడం, అందరికీ పంచడంతో ప్రతీ పనిలో విజయం లభిస్తుందని భావిస్తారు. విజయదశమి పర్వదినాన్న పలు ప్రాంతాల్లో బొమ్మల కొలువును ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది.



కొత్త వస్తువుల అమ్మకాలు.

విజయదశమి పర్వదినాన్న కొత్త వస్తువులను కొనడం శ్రేష్టమని పండితులు పేర్కొనడంతో కొత్త వస్తువుల అమ్మకాలు జోరుగా సాగాయి. విజయదశమి పర్వదినాన్న కొత్త వస్తువులను తీసుకోవడం ప్రత్యేకంగా భావించడంతో రెండు రోజుల ముందే కొత్త వస్తువులకు అడ్వాన్సులు చెల్లించి విజయదశమి పర్వదినాన్ని డెలవరీ తీసుకునే విధంగా వ్యాపారాలు సాగాయి. దీంతో వ్యాపార వర్గాలు పెద్ద ఎత్తున ఆఫర్లు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తున్నారు.

మార్కెట్‌కు దసరా శోభ

దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కెట్‌కు దసరా శోభ నెలకొంది. కొత్త దుస్తువులను మొదలుకొని కొత్త వస్తువులు, వాహనాలను కొనుగోళ్లు భారీగా సాగాయి. వాహనాలను పూజించడానికి, పండుగకు కావాల్సిన సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారాయి. బొమ్మల కొలువుకు కావాల్సిన వస్తువులను, పూలు, పండ్లు, గుమ్మడికాయ, కొబ్బరికాయలకు భారీ డిమాండ్ ఏర్పడటంతో వ్యాపార వర్గాలు అధిక రేట్లకు అమ్మకాలు చేశారు. ప్రధాన మార్కెట్ అయిన గాంధీ చౌక్, హనుమాన్ జంక్షన్, నీలకంఠేశ్వర్ జంక్షన్, రైల్వే స్టేషన్, వీక్లీమార్కెట్, పెద్దబజార్, ఆర్‌ఆర్ చౌరస్తా, గోల్ హనుమాన్, గంజ్, వర్ని చౌరస్తా, తదితర ప్రాంతాలు దసరా సందడిగా మారాయి.



ప్రహరీ నిర్మాణానికి వేసిన పునాది

పునాదులు వేసి.. గోడ నిర్మించకుండా వదిలేసి..!

● ఆదరబాదరాగా బస్టాండ్ ప్రహరీ పనులు


● పూర్తి చేయకుండానే వదిలేసిన కాంట్రాక్టర్

నిజాంసాగర్, అక్టోబరు 11: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు ప్రహరీ నిర్మాణానికి పునాదులు వేసి గోడ నిర్మించకుండానే వదిలేశారు. నిజాంసాగర్, మండల కేంద్రంలో ఆర్టీసీ బస్‌స్టేషన్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.28లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ గోడ నిర్మాణ పనులను ఆర్టీసీ ఇంజనీరింగ్ శాఖ ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ బస్‌స్టేషన్ చుట్టూ ముందు భాగంలో పునాదులు వేసి పనులను ఆదరబాదరంగా చేపట్టి చేతులు దులుపుకున్నారు. గోడ నిర్మాణం పనులు ముందుకు సాగటం లేదు. గోడ పునాదిని వంకరగా నిర్మాణం చేపట్టినా ఇంజనీరింగ్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిధులు మంజూరై 4నెలలు గడుస్తున్నప్పటికీ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనులు చేపట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని ప్రాముఖ్యత సంచరించుకున్న నిజాంసాగర్ బస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం పాలకులు, పట్టించుకునే పాపాన పోలేదని మండలవాసులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆవరణలో కూలిపోయిన మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నప్పటికీ వీటిస్థానంలో కొత్తవి నిర్మాణం చేపట్టకపోవడంతో మూత్రవిసర్జనకు అనేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం కోసం ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద నిధులు మంజూరు చేసింది. వీటినిర్మాణం కోసం జుక్కల్ ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన ముందుకు సాగటం లేదు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది. 1989లో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం కింద నిర్మాణం చేపట్టారు. అప్పట్లో అన్నిసౌకర్యాలు ఉన్న ఈ బస్ స్టేషన్ కాలక్రమేనా కళాహీనంగా మారినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా పాలకులు నిజాంసాగర్ బస్ స్టేషన్‌పై ప్రత్యేక చొరవ చూపి ప్రహరీ నిర్మాణంతోపాటు మరుగుదొడ్లు, మూత్రశాలలను, బస్ స్టేషన్ నూతనంగా నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలలు

● పొంగి పొర్లుతున్న పోచారం ప్రాజెక్టు



పర్యాటక కేంద్రంగా పోచారం కళేనా?

● మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ మంత్రుల హామీలన్నీ హామీలుగానే మిగిలాయి

● తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా పోచారం దశ మారలేదు

● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైనే కోటి ఆశలు

నాగిరెడ్డిపేట, అక్టోబరు 11: నిజాం ప్రభుత్వ హయాంలో నిర్మాణమై వందేళ్లు పూర్తి చేసుకున్న పోచారం ప్రాజెక్టు పర్యాటక కేంద్రం ఏర్పాటు కలగానే మిగిలింది. సమైక్యాంధ్రాలో ఆంధ్ర పాలకుల ఆధ్వర్యంలో నిధులు మంజూరీలోనూ, పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడంలోనూ పోచారం ప్రాజెక్టు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పోచారం ప్రాజెక్టు దశ మారుతుందని కామారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజలు ఎంతగానో ఆశించారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రెండు పర్యాయలుగా, పది సంవత్సరాలు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పోచారం దశ మారలేదని రెండు జిల్లాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

హామీల్లోనే అభివృద్ధి..

కామారెడ్డి-మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో పోచారం ప్రాజెక్టు ఉంది. దీన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి సాధించడం లేదు. పోచారం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ప్రతీ మంత్రి పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామంటూ హామీలిచ్చి పోతారు.. కానీ వారి హామీలు మాత్రం మాటలుగానే మిగిలిపోతున్నాయని ఈ ప్రాంతం ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతీ వర్షాకాలంలో ప్రాజెక్టు నిండితే ఈ ప్రాజెక్టును సందర్శించడానికి కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట్, హైదరాబాద్ తదితర దూర ప్రదేశాల నుంచి వందలాదిగా పర్యాటకులు సందర్శన కోసం వస్తారు. ప్రాజెక్టు వద్ద మెదక్ జిల్లాలకు సంబధించిన వేర్వేరు అతిథి గృహాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ అతిథి గృహాలు శిథిలావస్థకు చేరాయి. ఈ ప్రాజెక్టు వద్ద గతంలో పర్యాటకులు ప్రాజెక్టుల్లో తిరిగేందుకు బోటు సౌకర్యం ఉండేది. ప్రస్తుతం ఈ బోటు సౌకర్యం సైతం పర్యాటకులకు కరువైంది.

● పోచారం ప్రాజెక్టు పక్కనే పోచారం అభయారణ్యం

పోచారం ప్రాజెక్టు పక్కనే పోచారం అభయారణ్యం ఉంది. వన్య ప్రాణి సంరక్షణ కేంద్రం ఉంది. ఈ అభయారణ్యంలో వివిధ రకాల అడవి జంతువులు, వన్యప్రాణులున్నాయి. వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వద్ద జింకల ప్రత్యుత్పత్తి కేంద్రం ఉంది. ఇందులో జింకల ప్రత్యుత్పత్తి జరుపుతారు. ఈ పోచారం అభయారణ్యంలో చిరుత పులులు, గుడ్డేన్గులు, నీల్ గాయ్, జింకలు, నెమళ్లు, కుందేళ్లు, అడవి పందులు తదితర రకాల వన్యప్రాణులు ఉన్నాయి. సందర్శనకు వచ్చిన పర్యాటకులందరూ ఈ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించారు. వన్యప్రాణులను చూసి, ఇక్కడి వాతావరణాన్ని, ఆహ్లాదాన్ని చూసి ఎంతగానో ఆనందిస్తారు.

● నెరవేరని మాజీ మంత్రుల హామీలు


పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ మంత్రులు ఇచ్చిన హామీలన్నీ మూటలుగానే మిగిలాయని ప్రజలు విమర్శిస్తున్నారు. గత సమైక్యాంధ్రలో అప్పటి మాజీ మంత్రి గీతారెడ్డి పోచారం పర్యటనకు వచ్చిన సందర్భంగా పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి గీతారెడ్డి ఇప్పటికీ నెరవేలేదు. తెలంగాణరాష్ట్రం ఏర్పాటు అయ్యాక మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి, అటవీ శాఖ మాజీ మంత్రి జోగు రామన్న పోచారం ప్రాజెక్టు కు వచ్చిన సందర్భంగా ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని హా మీ ఇచ్చారు. ఆ హామీ నేటికీ నెరవేరలేదని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.



పోచారం అభయారణ్యంలో కృష్ణ జింకలు

● ముఖ్యమంత్రిపైనే కోటి ఆశలు

పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చే విషయమై కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన ఈ ప్రాంత ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైనే కోటి ఆశలు పెట్టుకున్నారు. పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చడంలో గత కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మారుస్తుందని ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఈ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు. పోచారం పర్యాటక కేంద్రంగా ఏర్పాటు విషయమై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చాలని రెండు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.



పోచారం ప్రాజెక్టు అలుగు వద్ద పర్యాటకుల సందడి



పోచారం అభయారణ్యం ముఖ ద్వారం



కుర్నాపల్లి గ్రామ పంచాయితీ భవనం



రైతులతో మాట్లాడుతున్న డివిజనల్ సర్వేయర్ వెంకటేశ్ (ఫైల్)

కాసుల కోసం భూనక్షా మాయం?

● 3వేల ఎకరాల భూ చిత్రపటం మాయం ● కుర్నాపల్లిలో నేటికీ తెగని భూ పంచాయతీలు

ఎడపల్లి, అక్టోబరు 11: సుమారు 3వేల ఎకరాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులో ఏ భూమి ఎక్కడ ఉందో ఒకే చిత్రపటంలో చూసి చెప్పే అతి ముఖ్యమైన రికార్డు మాయమైంది. ఈ తప్పిదం ఎవరిదో ఎంతకూ అంతు చిక్కడం లేదు. ఈ రికార్డు కనిపించకపోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటోనని ఆ గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఎందుకంటే కుర్నాపల్లి గ్రామ పరిధిలో 3వేల ఎకరాల రెవెన్యూ భూమి ఉంటే అందులో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉండడం, అదికాస్తా కొంతమంది బడానేతలు, నకిలీ ఉద్యమకారులు, అనర్హులతో కబ్జాలకు గురికావడంతో ఈ రికార్డులను కావాలనే మాయం చేసినట్లు తెలుస్తోంది.



ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయం

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామానికి చెందిన రెవెన్యూ భూమికి సంబంధించిన 'టి' పానా భూ నక్ష (మ్యాప్) గత కొన్ని సంవత్సరాలుగా కనిపించడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా రెవెన్యూ అధికారులే ఒప్పుకోవడం విడ్డూరంగా ఉంది. గత పదేళ్లుగా ఈసమస్య గ్రామానికి చెందిన రైతులకు తీరని సమస్యగా మారింది. దీంతో ఆ గ్రామానికి చెందిన సరిహద్దు సమస్య మొదలుకొని ఎన్నో భూముల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకుండా ఫిర్యాదులకే పరిమితమయ్యాయి. ఎందరో రెవెన్యూ అధికారులు గత పదేళ్లుగా ఎడపల్లి మండలానికి వచ్చి వెళ్లినా సమస్యను పరిష్కరించడంలో ఆసక్తి కనబరచలేదని గ్రామస్థులు వాపోతున్నారు. దీంతో వందల వరకు ఆ గ్రామ భూసమస్యలే మండల తహసీల్దార్ కార్యాలయంలో పరిష్కారం కాక కట్టల మూటలుగా దర్శనమిస్తున్నాయి.

● శాశ్వత పరిష్కారం కోసం ఎదురు చూపులు

పరిష్కారం కాకుండా పదేళ్లుగా తమ గ్రామ భూమికి సంబంధించిన నక్ష (మ్యాప్) రికార్డులను మండల రెవెన్యూ అధకారులు జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో తెప్పించి శాశ్వత పరిష్కారం వెతకాలని గ్రామస్థులు కోరుతున్నారు. అప్పటివరకు ఈ భూముల సమస్యల కారణంగా అమ్మకాలు, కొనుగోలుపై ప్రభావం పడే అవకాశాలు లేకపోలేదు. అంతే కాకుండా ఈ నక్షా (మ్యాప్) మాయం వెనుక కొంతమంది ప్రభుత్వ భూముల కబ్జాదారుల పనేనని మరికొందరు ముచ్చటించుకుంటున్నారు. ఏదిఏమైనా కుర్నాపల్లి శివారు లో ఉన్న ప్రతీ గుంట, ఎకరం పూర్తి విస్తీర్ణం యొక్క రికార్డుల మాదిరిగా చిత్రపటంలో ఉండాలని, అట్టి రికార్డు మండల తహసీల్దార్ కార్యాలయంలో భద్రంగా ఉంచాలని కుర్నాపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

కొని ఐదేళ్లు అయినా పట్టాకాలే..

సావిత్రి, రైతు కుర్నాపల్లి

కుర్నాపల్లి గ్రామ శివారులో కొంతపొలం, ఆస్తిని అమ్మి పైసాపైసా కూడ బెట్టిన డబ్బుతో ఎకరంనర పొలం కొనుగోలు చేశాను. అయినా అట్టి భూమిలో కొంత భాగం నేటికీ పట్టా కాలేదు. అధికారుల చుట్టూ తిరిగి, తిరిగి అలిసిపోయా. ఏవో కాగితాలు లేవనే సాకుతో నా సమస్య నేటికీ పరిష్కారం కాలే.

విచారణ చేపడతాం

ధన్వాల్, తహసీల్దార్



కుర్నాపల్లి గ్రామ శివారుకు సంబంధించిన భూనక్షా మాయమయిందన్న ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తాం. నక్షా దొరికే వరకు నా వంతు కృషి చేస్తా.

కొత్త పింఛన్ కోసం ఎదురు చూపులు!

మద్నూర్, అక్టోబరు 11: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు మహిళలకు మహాలక్ష్మీ పథకం కింద రూ.2,500 ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో పింఛన్ల కోసం అర్హులైన ప్రజలు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించినప్పటికీ పింఛన్లు కొత్తవి అమలుకావడం లేదని దరఖాస్తులు చేసుకున్నవారు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, నూతన పింఛన్ల కోసం కళ్లల్లో వత్తులేసుకుని ఎదురుచూస్తున్నారు. మండల పరిషత్, గ్రామ పంచాయతీ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లభించడం లేదు. ఇక దివ్యాంగుల కోసం ప్రభుత్వం సదరం క్యాంపులు నిర్వహించి అర్హులకు సర్టిఫికెట్లు అందజేసినప్పటికీ అధికారులు ప్రభుత్వ వెబ్‌సైట్ ఓపెన్ కాలేదని చెబుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సదరం క్యాంపులకు హాజరై తెచ్చుకున్న సర్టిఫికెట్లు కూడా కొంత మందివి కాలం చెల్లిపోగా మళ్లీ క్యాంపులకు హాజరై సర్టిఫికెట్లు తెచ్చుకుంటున్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అయినా పింఛన్ మంజూరు చేయాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుతం 9982 పింఛన్లు వస్తున్నాయి. వారిలో 3090 వృద్ధులు, 992 దివ్యాంగులు, వితంతువులు 2661, ఒంటరి మహిళలు 188, బీడీ కార్మికులు 35 మంది ప్రతినెలా పింఛన్లు పొందుతున్నారు. కాగా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటి వరకు పింఛన్లు రాకపోవడంపై ఆవేదన చెందుతున్నారు.



మద్నూర్ మండల పరిషత్ కార్యాలయం

రిజిస్ట్రేషన్ కోసం పడిగాపులు!

● దోమకొండలో వేళపాళ లేని విద్యుత్ కోతలు ● తహసీల్ కార్యాలయంలో ఇన్వెర్టర్ లేక సేవలకు అంతరాయం

● గంటల తరబడి నిరీక్షిస్తున్న ప్రజలు ● ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌కూ విద్యుత్ కోతల భయం

దోమకొండ, అక్టోబరు 11: దోమకొండ మండలంలో వేళాపాళ లేని విద్యుత్ కోతలతో ప్రజా సేవలకు అంతరాయం కలుగుతోంది. వివిధ ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందజేసే సర్వీస్ పట్లతగు జాగ్రత్తలతో ముందుకు సాగుతోంది. ప్రభుత్వ పనులు, పథకాలలో ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దనే ఉద్దేశ్యంతో కలెక్టర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి అధికారులకు ఆదేశాలు జారీ పకడ్బందీగా అమలు చేస్తోంది. అయితే కానీ దోమకొండ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వ్యవసాయ భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మీ సేవలో స్లాట్‌బుక్ చేసుకుని తహసీల్ కార్యాలయంలో గంటల తరబడి వేచిఉండాల్సి వస్తోంది.



విద్యుత్ పోయిందంటే పడిగాపులే..

దోమకొండలో కరెంటు పోయిందంటే వచ్చే వరకు తహసీల్‌లో పడిగాపులే. తహసీల్ కార్యాలయంలో ఇన్వెర్టర్ లేకపోవడంతో తహసీల్దార్ గదితోపాటు, రిజిస్ట్రేషన్ గది చీకటిగా మారిపోతోంది. ప్రతీరోజు ఎక్కువగా రిజిస్ట్రేషన్‌లు జరిగే తహసీల్ కార్యాలయంలో ఇన్వెర్టర్ లేకపోవడం పట్ల అక్కడకు వచ్చిన పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. కార్యాలయంలో ఉన్నాతాధికారుల వీడియో కాన్ఫరెన్స్ సైతం జరుతుగుతుంది. ఆ సమయంలో అన్ని శాఖల అధికారులు ఇక్కడికే చేరుకుని వీసీలో పాల్గొంటారు. అయినా కార్యాలయంలో ఇన్వెర్టర్ ఏర్పాటు చేయలేదంటే అధికారుల పనితీరును అర్థం చేసుకోవచ్చని రిజిస్ట్రేషన్‌కు వచ్చిన పలువురు చర్చించుకుంటున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ఉందంటే చాలు ముందుగానే విద్యుత్ కోత విధించొద్దని, ఆ శాఖ అధికారులకు సమాచారం చేరవేసి వీసీలో అధికారులు పాల్గొంటారని తెలిసింది. ఒక్కోసారి సైతం విద్యుత్ సరఫరాకు అంతరాయం, సర్వర్ ప్రబ్లమ్ వచ్చిన, రిజిస్ట్రేషన్ చేయడాన్ని మరుసటి రోజుకు మారుస్తున్నట్లు సమాచారం. దీంతోదూరం నుంచి వచ్చిన వ్యక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి దోమకొండ తహసీల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ గదిలో ఇన్వెర్టర్ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్ శాఖలో బదిలీల ఉత్కంఠకు తెర

● రాత్రి బదిలీల ఉత్తర్వులు ● 15న రిలీవ్..
● 16న జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం

సుభాష్‌నగర్, అక్టోబరు 11: విద్యుత్ శాఖలో బదిలీల ప్రక్రియ సీరియల్ ఉత్కంఠకు తెరపడింది. సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాలతో శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ రవీందర్ బదిలీల ఉత్తర్వులను జారీ చేశారు. వారం రోజులుగా ఇప్పుడా అప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యుత్ శాఖ బదిలీలు శుక్రవారంతో ముగిసాయి. ఈనెల 7వ తేదీనే బదిలీల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా సబ్ ఇంజనీర్, అకౌంట్స్ విభాగాల్లో ప్రమోషన్ల అనంతరం ఇవ్వాలని కొందరు పట్టుబట్టడంతో సీఎండి కొద్దిరోజులుగా బదిలీల ప్రక్రియకు వాయిదా వేస్తూ వచ్చారు. దసరా పండుగ ఒక్కరోజు ముందు రాత్రి సమయంలో బదిలీల ప్రక్రియను పూర్తి చేశారు. అంతా ఆన్‌లైన్‌లో వెబ్ ఆప్షన్లు కావడంతో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా బదిలీల ప్రక్రియను చేపట్టాలని సీఎండి జిల్లా అధికారులకు ముందుగానే ఆదేశాలతో పాటు హెచ్చరికలు జారీ చేయడంతో బదిలీల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా జాగ్రత్తపడ్డట్లు సమాచారం. గత కొద్దిరోజుల నుంచి పలు యూనియన్‌ల నుంచి ఒత్తిళ్లు వస్తున్నా సీఎండి హెచ్చరికలు జారీ చేయడంతో నిబంధనలకు లోబడి బదిలీలు చేపట్టినట్లు ఉన్న తాధికారులు తెలిపారు. జేఎల్ఎం నుంచి ఫోర్‌మెన్ వరకు సబ్ ఇంజనీర్ నుంచి డీఈల వరకు బదిలీలు జరిగాయి. 7వ తేదీ నుంచి ఎప్పుడు ఎప్పుడు బదిలీలు ఉంటాయోనని వేచి చూస్తున్న ఉత్కంఠతకు తెరపడింది. నాలుగైదు రోజులుగా బదిలీలు చేపట్టకపోవడంతో బదిలీలు ఇప్పుడు ఉండవని బదిలీలలో తమకు అనుకూలమైన పోస్టుల కోసం పైరవీలు చేస్తున్న వారికి చుక్కెదురైంది. పండకు ఒకరోజు ముందు ఎలాంటి సమాచారం లేకుండానే బదిలీల ప్రక్రియ చేపట్టారు. శుక్రవారం రాత్రి బదిలీల ప్రక్రియ ఉత్తర్వులు రాగానే బదిలీ అయిన ఉద్యోగులు ఈ నెల 15వ తేదీన ప్రస్తుతం ఉన్న స్థానం నుంచి రిలీవ్ అయి ఈ నెల 16వ తేదీన బదిలీ అయిన స్థానంలో బాధ్యతలను స్వీకరించాలని సిఎండి ఆదేశాలు జారీ చేశారు.


విద్యుత్ ప్రగతిభవన్ (ఫైల్)

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

బోధన్‌రూరల్, అక్టోబరు 11: మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన మల్లారం అనే వ్యక్తి చేపలు పట్టడానికి వెళ్లి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై మశ్చేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం చేపలు పట్టడానికి గ్రామ శివారులో గల బెల్లాల్ చెరువులోకి చేపలు పట్టడానికి వల వేసే ప్రయత్నం చేయగా ప్రమాదవశాత్తు వల చుట్టుకుని చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. రెండు రోజుల నుండి కుటుంబ సభ్యులు వెతుకగా శుక్రవారం అమ్దాపూర్ శివారులో బెల్లాల్ చెరువులో మృతదేహం లభ్యమైందన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ఇందల్వాయి, అక్టోబరు 11: ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారాం తండా శివారులో కారు అదుపుతప్పి గుంటలో పడిపోవడంతో కారులో ప్రయాణిస్తున్న రాజేష్, భార్య సృజన, పిల్లలు కుశాల్, తన్వితలకు స్వల్ప గాయాలైనట్లు ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. కమ్మర్‌పల్లి నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఇందల్వాయి గంగారాం తండా వద్ద కారు అదుపు తప్పి రోడ్డుపక్క గుంతలో పడిపోయిందని ఈ ఘటనలో వారికి స్వల్ప గాయాలు కాగా వారిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

మినీ ట్రక్కును దొంగిలించిన నిందితుడి అరెస్టు

నవీపేట, అక్టోబరు 11: నవీపేట మేకల సంతకు వచ్చిన మినీ ట్రక్కు వాహనాన్ని దొంగిలించిన నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వినయ్ తెలిపారు. గత ఆగస్టు 31 శనివారం రోజున మేకల సంతకు వచ్చిన మినీ ట్రక్కువాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి ఉంచగా మహరాష్ట్రలోని హింగోలి జిల్లా చించోడి గ్రామానికి చెందిన తుకారాం లక్ష్మణ్ పవార్ అనే యువకుడు సంబంధిత వాహనాన్ని ఎత్తుకెళ్లగా అతనిని అరెస్టు చేశామన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

డిచ్‌పల్లి, అక్టోబర్ 11: మండలంలోని నడిపల్లి తండా సమీపంలో 44వ జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు టాటా ఏస్ గూడ్స్ వాహనం (టీఎస్ 16 యూబీ 0109) ను ఆపి తనిఖీ చేయగా 18.35 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించాయని ఎస్సై తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న బియ్యం స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.



పట్టుబడిన టాటా ఏస్ డ్రైవర్‌తో పోలీసులు

ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

ముప్కాల్, అక్టోబరు 11: బాల్కొండ మండలం కిసాన్‌నగర్ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. పక్క సమాచారం మేరకు శుక్రవారం కిసాన్‌నగర్ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంకు వెళ్ళి పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.3500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై నరేష్ తెలిపారు.

సేవాదళ్‌లో పలువురి నియామకాలు


నియామకపత్రాలు అందజేస్తున్న సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు

నిజామాబాద్ అర్బన్ అక్టోబరు 11: రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీలో పలువురికి నియామకపత్రాలు అందజేసినట్లు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు వైసాక్షి సంతోష్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆకుల వెంకటేష్, జిల్లా కార్యదర్శిగా సంపత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా షేక్ అఫ్సర్, ఈసీ మెంబర్‌గా దిలీప్, శీలమంతుల రాజులకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ధాత్రిక భాస్కర్, గోల్‌హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ కేశరాజు పాల్గొన్నారు.

పొతంగల్ విండోపై అధికారుల చర్యలు!

● కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు..
● పాలకవర్గాన్ని రద్దు చేస్తూ నోటీసులు



కోటగిరి, అక్టోబరు 11: పొతంగల్ సహకార సంఘంలో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో విచారణ చేపట్టిన అధికారులు చర్యలకు ఉపక్రమించారు. సహకార సంఘం కార్యదర్శి భరత్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పాలకవర్గాన్ని సైతం రద్దు చేస్తూ నోటీసులు జారీచేశారు. సహకార సంఘంలో సుమారు రూ.57లక్షలు కార్యదర్శి నిర్లక్ష్యంతోనే నష్టపోయిందని మరోవైపు సంఘసభ్యులు సహకార సంఘం నష్టాల్లో ఉందంటూ పలుమార్లు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన అధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టారు. ప్రస్తుత పాలకవర్గం బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి సహకార సంఘంలో పాలక వర్గానికి, సిబ్బందికి మధ్య సమన్వయ లోపం సంఘం నష్టాలకు దారితీసింది. కార్యదర్శి నిర్లక్ష్యంతో ఇన్‌కమ్ ట్యాక్స్, సెల్ ట్యాక్స్, ప్రావిడెంట్ ఫండ్‌లో సహకార సంఘం సుమారు 57 లక్షల జరిమానా కట్టాల్సి వచ్చిందని, ఇటీవల జరిపిన విచారణలో వెల్లడైంది. మరోవైపు సీడ్ ప్లాంట్, బియ్యం, ఫర్టిలైజర్ తదితర వ్యాపార లావాదేవీలను సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని సభ్యులు ఆరోపిస్తూ వచ్చారు. మహాజన సభలోనూ పలుమార్లు పాలకవర్గ తీరును సభ్యులు ఎండగట్టారు. కార్యదర్శి భరత్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని, పాలకవర్గాన్ని రద్దుచేయాలని జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదులు చేశారు. గతంలో సభ్యుల ఫిర్యాదును స్వీకరించిన అధికారులు ప్రాథమిక విచారణ చేపట్టారు. విచారణలో 57లక్షల దారి మళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల జరిగినసభ లోనూ సహకార సంఘం జిల్లా అధికారి శ్రీనివాస్‌రావు అవినీతి అక్రమాలపై సభ్యులకు వివరించారు. పాలకవర్గం కార్యదర్శిపై తక్షణమే చర్యలు చేపట్టాలని సభ్యులు మరోమారు ఏకగ్రీవంగా తీర్మానించారు. విచారణ అనంతరం కార్యదర్శి భరత్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పాలకవర్గంతోపాటు విండో కార్యదర్శి నుంచి నిధులురికవరీ చేస్తామని డీసీవో శ్రీనివాస్‌రావు చెప్పారు.

ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తా

● ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు 11: పార్టీలకు అతీతంగా అందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్షత్రీయ ఫంక్షన్‌హాల్‌లో ఆర్మూర్, ఆలూర్ మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అవుతున్నందున ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టాలంటే కొంత సమయం పడుతుందన్నారు ఎమ్మెల్యేగా తమకు అందరు సమానమేనన్నారు. ఈ సందర్భంగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ స్టీవెన్‌సన్, వైస్ చైర్మన్ షేక్‌మున్నా, కౌన్సిలర్‌లు పాలెపు రాజు, నర్సింహరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రోహిత్‌రెడ్డి, ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వాగ్వాదం..

కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పంపిణీ కార్యక్రమంలో నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. గతంలో ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవతున్నాయని, ఎంఐఎం కౌన్సిలర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి ఎదుట ప్రస్తావించగా చెక్కులు బౌన్స్ అయితే తనవద్దకు వస్తే సమస్య పరిష్కరించేవాడనని, అధికారుల చుట్టు తిరిగితే ఏం వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు వాగ్వాదం జరగడంతో ఒక దశలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి వేదిక దిగి వెళ్ళిపోతుంటే అధికారులు నచ్చచెప్పడంతో తిరిగి వచ్చారు. అదే విధంగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులనులోనికి అనుమతి ఇచ్చి తమను రానివ్వడంలేదని బీజేపీ పోలీసులకు వాగ్వాదానికి దిగారు. విషయం తెలిసి ఎమ్మెల్యే, పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. దీంతో బీజేపీ నాయకులను లోనికి అనుమతించారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

● మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి


వేల్పూర్‌లో బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

వేల్పూర్, అక్టోబరు11: పార్టీ సభ్యత్వం కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆ కుటుంబాన్ని అండగా నిలుస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేల్పూర్ మండలం పడిగెల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొడికె రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాదబీమా ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కును మృతుని సతీమణి గొడికె రజితకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏమైన జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండడానికి ప్రమాదబీమా సౌకర్యాన్ని కేసీఆర్ కల్పించారన్నారు. రాష్ట్రంలో 60లక్షలకు పై చిలుకు మంది బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నరన్నా ప్రమాద బీమా కోసం సుమారు రూ.11 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు కార్యకర్తల కోసం చెల్లిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 50వేల మంది కార్యకర్తలు సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. ఇప్పటివరకు 45మందికి పైగా రెండు లక్షల చొప్పున పార్టీ ప్రమాదబీమా చెక్కులు కార్యకర్తల కుటుంబాలకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల అధ్యక్షుడు జైడి నాగాధర్ రెడ్డి, జిల్లా నాయకులు రాములు, పడగల్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు రాజ్‌కుమార్ ఉన్నారు.

డిగ్రీ విద్యార్థులకు అవగాహన సదస్సు

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు 11: అంకాపూర్ గ్రామంలో డిగ్రీ విద్యార్థులకు కంఠం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎన్ఆర్ఐ రవీందర్ కంఠం, మనోరమ కంఠంలు విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక, దిశ నిర్దేశంపై అవగాహన కల్పించారు. కెరీర్ ఎంపిక, వ్యక్తిగత అభివృద్ధి, తదితర అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సల్ల మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, తిరుమలరావు పాల్గొన్నారు.

దుర్గామాత మండపాల్లో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు


బోధన్‌లో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు


గన్నారంలో ..

బోధన్‌రూరల్, అక్టోబరు 11: అమ్మవారి దయతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని బోధన్ వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ అంకు సంధ్యదాము అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని ఏకచక్రేశ్వరాలయంతో పాటు పలు అమ్మవారి మండపాల్లో సహస్ర కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కోటగిరిలో చండీ హోమం

కోటగిరి: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. 9వ రోజు కార్యక్రమంలో భాగంగా ఈ చండీ హోమాన్ని నిర్వహించారు. పలువురు జంటలు చండీ హోమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రవి, సంతోష్, సూరి, శ్రీకాంత్, భూపేందర్, మాశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామంలో దుర్గామాత మండపం వద్ద శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చనలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

మెండోరలో పల్లకి ఊరేగింపు

మెండోర: మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని తొమ్మిది రోజుల శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామవీదులగుండా ఊరేగించారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులు హనుమంత్ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి పల్లకి ముందు భక్తులు గోవింద నామాలతో మార్మోగింది.

నవీపేటలో శోభాయాత్ర

నవీపేట : దుర్గాదేవి శోభాయాత్ర శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహర్నవమిని పురస్కరించుకుని స్థానిక మార్కండేయ ఆలయ ప్రాంగణంలోని దుర్గాదేవిని ప్రత్యేక రథంలో ఉంచి పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 11: గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అంతరెడ్డి రాజారెడ్డి శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో భూపతిరెడ్డిని కలిసి పుష్ప గుచ్చం, శాలువాతో సన్మానించారు. తన నియామకానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.


రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన అంతరెడ్డి రాజారెడ్డి

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

భీమ్‌గల్, అక్టోబరు11: పట్టణ కేంద్రానికి చెందిన ఇస్తారమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ కుటుంబానికి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇస్తారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సునీల్‌కుమార్ తనవంతుగా రూ.5వేల ఆర్థిక సాయంగా అందజేయగా ఆ డబ్బులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుం బానికి అందజేశారు. అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కుంట రమేష్, అనంతరావు మల్లెల లక్ష్మణ్, పల్లె శేఖర్, రాజా, రాజేందర్ ఉన్నారు.


భీమ్‌గల్‌లో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జగదాంబ సేవాలాల్ గద్దె వద్ద జెండా ఆవిష్కరణ

ఇందల్వాయి, అక్టోబరు 11: ఇందల్వాయి మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి పక్కన జగదాంబ సేవాలాల్ గద్దె వద్ద గిరిజన నాయకులు శుక్రవారం భోగ్‌బండార్ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. గతంలో వివాదాస్పద స్థలమైన మసీద్ ఆవరణలో పోలీసు బందోబస్తు మధ్య గిరిజన నాయకులు భోగ్‌బండార్ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. గత సంవత్సరం ముస్లిం పెద్దలకు, గిరిజన నాయకులకు మధ్య స్థల విషయంలో వివాదం చోటు చేసుకోవడంతో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని గిరిజన నాయకులు ఇక్కడ జెండా ఆవిష్కరిస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు డిచ్‌పల్లి సీఐ మల్లేష్, ఇందల్వాయి ఎస్సై మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలు చోటుచేసుకోకుండా ఉండేందుకు భారీ బందోబస్తు నిర్వహించారు. శుక్రవారం కావడంతో నమాజ్ కంటే ముందే గిరిజనుల కార్యక్రమం పూర్తవ్వాలని ఆదేశించడంతో గిరిజన నాయకులు ఉదయం 12గంటలలోపే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుల సదర్ అధ్యక్షుడు రాజునాయక్, గిరిజనుల మండల అధ్యక్షుడు తుకారాం నాయక్, కార్యదర్శి పీర్‌సింగ్, పూజారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శివరాంనాయక్, కార్యదర్శి పీర్ సింగ్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ఇందల్వాయిలో భోగ్‌బండార్ నిర్వహిస్తున్న గిరిజన నాయకులు


నూతన ఉపాధ్యాయులతో పీఆర్‌టీయూ నాయకులు

రిపోర్ట్ చేసిన నూతన ఉపాధ్యాయులు

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 11: డీఎస్సీ-2024లో ఎంపికై నియామక పత్రాలు అందుకున్న నూతన ఉపాధ్యాయులు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఎంపికైన అభ్యర్థులు విద్యాశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని డీఈవో ఆదేశాలు ఇవ్వగా హైదరాబాద్‌లో నియామకపత్రాలు పొందిన వారంతా ఏసీ విజయ భాస్కర్ సమక్షంలో రిపోర్ట్ చేశారు. రిపోర్ట్ చేసిన నూతన ఉపాధ్యాయులకు త్వరలోనే వెబ్ కౌన్సిలింగ్ ద్వారా పోస్టింగ్‌లను ఇవ్వనున్నారు. నూతన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ, ఎస్టీయూ, టీపీటీఎఫ్ నాయకులు కలిసి అభినందించారు.

నూతనంగా ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందన

సుభాష్‌నగర్, అక్టోబరు 11: నూతనంగా ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయులను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. 2024 డిఎస్సీలో ఎంపికైన 11 మంది వ్యాయామ ఉపాధ్యాయులను సంఘం నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లాకు చెందిన 11 మంది వ్యాయామ ఉపాధ్యాయులు నియామక పత్రాలను తీసుకున్నారన్నారు. విద్యార్థులకు క్రీడా నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.


నూతనంగా ఎంపికైన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందిస్తున్న దృశ్యం

ధర్పల్లిలో హైమాస్ట్ వెలుగులు

ధర్పల్లి, అక్టోబరు 11: మండల కేంద్రంలో గల ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లను శుక్రవారం ప్రారంభించారు. మండల కేంద్రమైన ధర్పల్లితో పాటు బీసీ, గోసంగి కాలనీలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో హైమాస్ట్ లైట్లకు గాను రూ.లక్షా 50వేలు వెచ్చించారు. మూడు హైమాస్ట్ లైట్లకు గాను 4లక్షల 50వేలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంజూరు చేశారు. ప్రధాన కూడళ్లలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, పుప్పాల సుభాష్, చెలిమెల శ్రీనివాస్, బాలయ్య, గంగారెడ్డి, గుండన్న పాల్గొన్నారు.


విద్యుత్ దీపాలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఉప విద్యాశాఖ అధికారులను నియమించాలి

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 11: జిల్లాలో ఖాళీగా ఉన్న ఉపవిద్యాశాఖ అధికారులను వెంటనే సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ల సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ ఏసీ విజయ్‌భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉప విద్యాశాఖ అధికారుల నియామకం వల్ల ఉన్నత పాఠశాలల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటీవల నియమించిన మండల విద్యాశాఖ అధికారుల అదనపు బాధ్యతలను సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలన్నారు. సీనియర్‌లను పక్కనపెట్టి వివిధ కారణాలతో ఎంఎస్ వోలకు మండల విద్యాశాఖ అధికారులుగా నియమించడం సరికాదని దీనివల్ల మండలాల్లోని ఉపాధ్యాయుల మధ్య అంతరాలు ఏర్పడే అవకాశం ఉందని కావున వెంటనే సీనియర్‌లకు మండల విద్యాశాఖ అధికారులుగా నియమించాలని కోరారు.

దొన్‌పాల్‌లో అభివృద్ధి పనులకు భూమిపూజ

మోర్తాడ్, అక్టోబరు11: మండలంలోని దొన్‌పాల్ గ్రామంలో అభివృద్ధి పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు భూమిపూజ చేశారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ యాదవ సంఘం ప్రహరిగోడ నిర్మాణానికి రూ.3లక్షలు, గంగపుత్ర ప్రహరీ నిర్మాణానికి రూ.3 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ పనులకు గ్రామస్తుల సమక్షంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం, గంగపుత్ర సంఘం సభ్యులు సునీల్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రాములు, ఏలేటి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రవి, కోరం కిషన్, కోరం సాయి, ముత్యాల నారాయణ, దేవన్న, దేవేందర్, సాగర్, స్వామి, బైకాన్ దేవన్న, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

'హిందూ సమాజంపై దాడి చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలి'

నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 11: హిందూ సాంప్రదాయంలో దేవతలకు ప్రత్యేక స్థానం ఉందని అమ్మవారి విగ్రహంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని హిందూ సంస్థల ప్రతినిధి సంజయ్ పురోహిత్ అన్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో అమ్మవారి విగ్రహంపై దాడి చేసిన వారిపై కఠినంగా వ్యవహరించాలని సంజయ్ పురోహిత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో హిందూ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించే అమ్మవారి విగ్రహంపైనే దాడి చేయడం అమానుషమని అన్నారు. భారతదేశంలోనే కాకుండా బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లో హిందువులపై దాడి జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. అమ్మవారి విగ్రహంపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పోలీసుల బండికి నో ఫైన్.. సామాన్యులకు మాత్రం ఫైన్

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 11: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా జిల్లా కేంద్రం ఎప్పుడూ సందడిగా ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు షాపింగ్ కోసం నగరానికి వస్తుంటారు. నగరంలో సరిపడా పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలను పార్కింగ్ చేస్తూ షాపింగ్‌కు వెళ్తుంటారు. కానీ మన ట్రాఫిక్ పోలీసులు అదే అదనుగా సామాన్యులను చలాన్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రోడ్డుపై పార్కింగ్ గీత లోపల వాహనాలు పార్క్ చేసినప్పటికీ వాటికి ఫైన్‌లు వేస్తున్న ట్రాఫిక్ పోలీసులు వారి వాహనాన్ని మాత్రం గీతను దాటి రోడ్డుపై పార్క్ చేస్తున్నారు. చేతిలో కెమెరా ఉందని ఎడా పెడా ఫోటోలు తీస్తూ సామాన్యులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పండుగ పూట షాపింగ్ కొరకు వచ్చిన సామాన్యుడికి ఫైన్‌ల పేరుతో జేబు చిల్లు వేస్తున్నారు. పండుగ పూట రద్దీ సర్వసాధారణమైన ట్రాఫిక్ పోలీసులు మాత్రం ఇదే అదనుగా ఫైన్‌లు వేయడం విమర్శలకు తావిస్తుంది.



















13న దసరా అలయ్ బలయ్


నిజామాబాద్ కల్చరల్, అక్టోబరు 11: జిల్లా కేంద్రంలోని హోటల్ నిఖిల్‌సాయి ఇంటర్నేషనల్ నిజామాబాద్ శ్రీ వ్యాసపురి కన్యకాపరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్-బాసర సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు ఎం.ఎస్. కన్వెన్షన్ వేణుమాల్ వేదికలో దసరా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చైర్మన్ డాక్టర్ మూడ నాగభూషణం గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు హాజరవుతారని అన్నారు. ప్రతియేటా ఆనవాయితీగా ఈ అలయ్ బలయ్ (ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.











దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడ కూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా



బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటిదాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరఫున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-293307,
RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.


people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR
GOPICHAND
IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS
TELUGU